మీ వార్త మాకు పంపండి: 92949 92992

12.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 86

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ ▶ www.telanganacapitalnews.com

పేజీలు 04



# మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి..

## ప్రతి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

చిన్నారులు, మహిళల ఆరోగ్య భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో వినూత్నంగా శుక్రవారం సభను నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో శుక్ర వారం సభను చిన్నారులు, మహిళల సమస్యల పరిష్కా రం కోసం నిర్వహించాలని సూచించారు. ముందుగా మహిళలు, చిన్నారులు సమస్యలను ఏ విధంగా పరిష్క రించాలి, ఆ సమస్యపై ఏ విధంగా స్పందించాలి అనేది ముందు తెలుసుకోవాలన్నారు. తల్లీ బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. గర్భిణులు పోష కాహార లోపంతో బాధపడకుండా చూడాలని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గడానికి పూర్తిగా నియంత్రిం చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటిక ప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. అధికారులు క్రమం తప్పకుండ అంగన్వా డీ కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిల్లో లో ప్రజలకు అందే మెరుగైన సేవలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు తగదని, దీన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఇలాంటి సమస్యలన పరిష్కారం కోసం ధృడ సంకల్పంతో శుక్రవారం సభ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. మహిళల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం సభ ద్వారా వారి పరిధిలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటే వాటిని పరిష్కరించడం సులభం అవుతుందని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగీ ఫీవర్ వంటి వ్యాధుల పై అప్రమత్తం గా ఉండాలని సూచించారు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మహిళాల సంపూర్ణ ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. గతంలో తాను యాదాద్రి జిల్లా లో కలెక్టర్ గా పని చేస్తున్నప్పుడు మహి ళలు చిన్నారులు ఎదుర్కొంటున్న

- మిగతా 2లో..



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి)

సింగరేణి, ఎన్టిపిసి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపి సి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ, ఎన్టిపిసి ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 యాష్ డైక్ నిర్మాణం కోసం అంతర్గాం మండలం మొగల్ పహడ్ గ్రామం వద్ద అవసరమైన 606 ఎకరాల భూ సేకరణ కోసం ప్రిలిమినరీ ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేసి, నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారు లకు సూచించారు. ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 పైప్ లైన్ కారిడార్ ఏర్పాటు కోసం రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామం, అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో 45 ఎకరాల భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సంస్థ సేకరించిన 9543 ఎకరాల 10 గుంటల భూముల మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేసి ధరణి పోర్టల్ లో రికార్డులను అప్ డేట్ చేయాలని అన్నారు. సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సర్వేయర్లను ఆదేశించారు. ఆర్జి 1 పరిధిలో ముంపు గ్రామమైన సింగిరెడ్డిపల్లి ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆర్జీ 3 పరిధిలో ఉన్న బుధవారంపేట, రత్నాపూర్, అక్కెపల్లి, లద్నాపూర్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.



# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదానాలు చేశారు. అన్నదానాలు చేశారు. పిల్లలకు బుక్స్ పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. - లోపలి పేజీల్లో..



## ఉపాధ్యాయులకు వీడ్కోలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ, నూతనంగా వచ్చిన వారికి ఆహ్వానం పలుకుతూ బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుక జరిగింది. ఎం.కవిత, సబియా సుల్తానా బదిలీ కాగా, వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పలువు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికినారు. కాగా నూతనంగా మాధవి లత, సరిత, విజయలత, బదిలీపై పాఠశాలలో జాయిన్ కావడం జరిగింది. వారికి ఘనంగా ఆహ్వానం పలికినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం వజ్జేపల్లి నాగయ్య, ప్రవీణ్, తోటపల్లి శ్రీనివాసరావు, మాలతి, రాములు, సరిత, మాధవి లత, విజయలత పలువురు విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి..

**మొదటిపేజీ తరువాయి..**

సమస్యల నుండి పరిష్కా రాన్ని చూపేందుకు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామని పేర్కొన్నారు. మన జిల్లా లో కూడా ఈ కార్యక్రమాన్ని అధిక అధికారులంతా విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా అధికారులు ఈ సమావేశంలో పలు సూచనలు సలహాలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, సిపిఓ కొమురయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, పరిశ్రమల కేంద్రం జిఎం నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

**మొక్కలు నాటే కార్యక్రమం పూర్తికావాలి**

జిల్లాలో వివిధ శాఖల వారిగా నిర్ధేశించిన విధంగా మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల



అధికారులతో వనమహోత్సవం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామపంచాయితి, మున్సిపాలిటీలలో నిర్దేశించిన లక్ష్యం మేరకు 15శాతం మొక్కలు మాత్రమే హెూం ప్లానిటేషన్ కు కేటాయించాలని, 85 శాతం ఇతర ప్లానిటేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్లానిటేషన్ పూర్తి చేయడం మాత్రమే కాకుండా జియో ట్యాగింగ్ కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. నర్సరీ మొక్కలు కాకుండా రైతులు కొనుకుని ప్లానిటేషన్ చేయడానికి సిద్ధం అయినట్లయితే, వారికి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మొక్క ఖరీదును కూడా చెల్లించాలని సూచించారు. సకాలంలో ప్లానిటేషన్ పూర్తి చేసి జియో ట్యాగింగ్ కూడా పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ హుజురాబాద్ అర్డిఓలు కె. మహేశ్వర్, రమేష్ బాబు, డిఆర్డిఓ శ్రీనివాస్, సిపిఓ కొమరయ్య, సంక్షేమ అధికారి సరస్వతి, ఇండస్ట్రీస్ అధికారి నవీన్, డిపిఓ రవీందర్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.





# కళాకారులకు డప్పులు పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గన్నేరువరం/బెజ్జంకి:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట నాయకులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల ను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కళాకారులకు డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించగలిగారన్నారు. కేంద్ర మంత్రి హెూదాలో బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో గునుకుల ,కొండాపూర్ లో జన్మదినోత్సవ వేడుకల ఘనంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బూట్ల సంపత్, బట్టు సంపత్, బోయిని హరీష్, కొంకటి గణేష్, బోయిని మధు, మద్దూరి మహేందర్, కొంకటి అనిల్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో సంజయ్ జన్మదిన వేడుకలు**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో గల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, పార్టీ మండల అధ్యకుడు కొలిపాక రాజు పట్టణ అధ్యక్షులు సంఘ రవి, గైని రాజు గౌడ్, దొమ్మటి రాములు, బుర్ర మల్లేశం, కొత్తపేట రామచెంద్రం, మండల కార్యదర్శి వడ్లూర్ శ్రీను, యువ మోర్చా నాయకులు గంప రవి కుమార్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు శీలం వెంకటేష్, పులి శ్రీకాంత్ గౌడ్, ఒగ్గు కనకయ్య, గాజె రవి, బుర్ర కిషన్, శీలం వెంకట్, గంగుల ఎల్లం, గౌడుగు సంపత్, అడుకని వీరేశం, బోనగం నరేశ్ పాల్గొన్నారు.

## జీవరాసుల మనుగడకు చెట్లే జీవనాధారం

**జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బోయినిపల్లి:** జీవరాశుల మనుగడకు చెట్లే ముఖ్య ఆధారమని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.గురువారం బోయినిపల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఆవరణలో వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులచే మొక్కలు నాటించారు. అనంతరం విద్యాధికారి మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల అనేకమైన ఉపయోగాలు ఉన్నాయని, ఆ ఉపయోగాలను వినియోగించుకునేందుకు అందరూ ముందు ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వన సంరక్షణ చేసినప్పుడే మానవాళి మనుగడ సాధ్యమవుతుందన్నారు.చెట్లు లేక పోవడంతో జీవరాసులు జనావాసాల్లోకి వచ్చి ఇబ్బందికి గురు చేస్తున్నాయని చెట్లు మానవాళికి ఎంతో ఉపయోగమని,ఎక్కడైతే చెట్లు అధికంగా ఉంటాయో ఆ ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదు అవుతుందన్నారు. మనం పరిసర ప్రాంతాలలో ఎక్కువగా చెట్లను పెట్టినట్లయితే ,తగినంత వర్షపాతం నమోదయి వర్షాభావ పరిస్థితులు అదృశ్యం అవుతాయన్నారు. మొక్కలు నాటడం పై విద్యార్థులు వారి ఇండ్లలో ,పరిసర ప్రాంతాల్లో తల్లిదండ్రులచే మొక్కలు నాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ పద్మజ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



## రైల్వే లైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు కొత్తపల్లి– మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా జిల్లాలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏడీ సర్వే శ్రీనివాస్, రైల్వే శాఖ అధికారులు మూర్తి, జనార్ధన్, ప్రసాద్, ట్రాన్స్ కో ఈఈ హనుమంతు, డీఏఓ భాస్కర్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన సేవా కేంద్రం పరిశీలించిన కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ముస్తాబాద్:** ముస్తాబాద్ లోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ముస్తాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ గురువారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీఓ రాజేందర్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలో యువకులకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన సదస్సును పట్టణ సీఐ కస్పారాజు కృష్ణ నిర్వహించారు .ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని యువకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ట్రాఫిక్ ఎస్సై రమేష్ ఉన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట:** మండలం మామిడిపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయానిది ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం సంజీవరావు, రాములు, ప్రేమ్ సాగర్ అవుతరావు, మల్లారెడ్డి, వేణురెడ్డి, సాయి, రాజు, శ్రీపాత్ పాల్గొన్నారు.

# అక్రమ దందా కొనసాగిస్తే చర్యలు

- జిల్లాలో 27 మంది బైండోవర్
- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జిల్లాల్లో ఉన్న స్క్రాప్ వ్యాపారస్తుకు దొంగ సొత్తు కొనవద్దని అలాంటి సమాచారం పోలీస్ వారికి అందించాలని, నిబంధనలకు అనుగుణంగా స్క్రాప్ వ్యాపారం నిర్వహించుకోవాలే తప్ప వీటిని బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా వీటి మాటున అక్రమ దందా కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని రెండు రోజుల వ్యవధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న 160 స్క్రాప్ వ్యాపారులు, ఊరూరా తిరిగి కొనే వర్తకులతో కౌన్సెలింగ్ నిర్వహించి 27 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా పరిధిలో పాత ఇనుప సామాన్లు కొనే షాప్ యజమానులు, ఊరూరా తిరిగి కొనే వర్తకులకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. చాలా వరకు వాహనాలు దొంగతనం చేసి విడి భాగాలుగా చేసి స్క్రాప్ యజమానులకు అమ్మడం జరుగుతుందని అట్టి వాటిపై పోలీస్ వారికి సమాచారం అందించాలని, లేని యెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. షాపులో కొనుగోలు ,అమ్మకాలు జరిగిగే ప్రతి వస్తువుకు రిజిస్టర్ మైంటైన్ చేస్తూ తుక్కుకు సంబంధించి రసీదులు కూడా ఉండాలని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం మాటున అక్రమ దందా కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విధులను బహిష్కరించిన సిరిసిల్ల అడ్వకేట్లు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్లలోని అడ్వకేట్లు కోర్టు విధులు బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేటలో కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ రవికుమార్ పై ఏఎస్సై దాడి చేశారని సిరిసిల్ల అడ్వకేట్లు తమ విధులను బహిష్కరించారు. రవి కుమార్ యొక్క క్లైంట్ హైకోర్టులో యాంటీస్పెక్టర్ బెయిల్ రాగా అడ్వకేట్ రవికుమార్ సిద్దిపేట లోగల పోలీస్ స్టేషన్ కు వెళ్లి సూరిటీలు సమర్పిస్తుండగా, అక్కడే విధులలో ఉన్న ఏఎస్ఐ సుమారు మూడు గంటల పాటు ఆపారని, అంతేకాకుండా తనకు సంబంధించిన కక్షీదారున్ని రక్తపరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే ఎందుకు తీసుకెళ్తున్నారు? అని ప్రశ్నిస్తే? ఏఎస్ఐ దాడి చేశాడని అన్నారు. అకారణంగా దాడుల్లో గాయపడ్డ రవికుమార్ కు సంఘీభావం తాము తెలుపుతున్నామని అన్నారు. అంతేకాకుండా తన పని తాను చేసుకున్న రవికుమార్ పై




అకారణంగా కేసు పెట్టిన పోలీసులపై దాడి చేసిన ఏఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసులకు అడ్వకేట్లకు మధ్య మంచి సయోధ్య వాతావరనం ఉండాలని, ఇలాంటి చర్యలు పోలీసులకు అడ్వకేట్లకు మంచిది కాదని ఇప్పటికయినా మేల్కొని పోలీస్ శాఖ రవికుమార్ కు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకటి, సీనియర్, జూనియర్, మహిళా, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అభివృద్ధికి సహకరించాలి..

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణాన్ని సుందరమైన పరిశుభ్రంగా తీర్చి దిద్దడానికి ప్రజలు సహకరించాలని అలాగే అధికారులు పకడ్బందీగా పని చేయాలని గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని 08 మరియు 09 వ వార్డుల్లో శుక్రవారం రోజున ఉదయం స్థానిక కౌన్సిలర్లు బొంకూరి బాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, ఎరుకల కల్పన రమేష్‌తో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లు, కాలువలు, డ్రైనేజీలలో చెత్తను పడవేయకుండ ఉండాలని వార్డు ప్రజలను గౌరవ ఎమ్మెల్యే గారు కోరారు. డ్రైనేజీ మరియు ఓపెన్ లాండ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బంది వారికి అదేశించారు. ఈరోజు పర్యటించిన ఎనిమిది మరియు తొమ్మిదవ వార్డులలో రోడ్లు మరియు అండర్ గ్రౌండ్



డ్రైనేజీలు అతి త్వరలో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 30 కోట్ల రూపాయలను మంజూరు చేశామని అనంతరం వార్డులలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. అలాగే వార్డుల ప్రజలకు ఇంటింటా తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ.ఈ సతీష్, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.



## ఏఎస్పీని కలిసిన మోతె రాజిరెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** నూతనంగా వేములవాడ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డికి టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి మర్యాదపూర్వకం గా కలిసి పూలమొక్కని అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరె మల్లేశం, బైరగొని ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

### కుటుంబానికి పరామర్శ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అడ్వకేట్ కోట సురేందర్ గౌడ్ సోదరుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు కోట సమ్మయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని టిఎస్ టిఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ పరామర్శించారు.

# జిల్లా న్యాయవాదుల విధుల బహిష్కరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట టూ- టౌన్ పోలీసులు చేసిన దాడికి నిరసనగా గురువారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భార్యభర్తల కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి సిద్దిపేట టూ-టౌన్ పోలీసు స్టేషన్ కు తన క్లయింట్ ను తీసుకొని వెళ్లగా అక్కడ విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ హైకోర్టు ఉత్తర్వులను భేఖాతర్ చేస్తూ నోటీకి వచ్చినట్లు భూతులు తిట్టగా అట్టి సంఘటనను న్యాయవాది తన మొబైల్ లో చిత్రీకరిస్తుండగా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ న్యాయవాది రవి కుమార్ పై చేయి చేసుకోవడన్ని తప్పు పడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయవాదికి మద్దతుగా నిలిచి సంబంధిత పోలీస్ అధికారి పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిరుకోవెల రఘువీర్, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదుల డి. మల్లయ్య, రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, అజయ్ చక్రవర్తి, బద్దం రామ్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ కొత్త ప్రకాష్, స్వామి, విల్సన్, మునీష్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణ

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భగత్ నగర్ భగత్ సింగ్ చౌరస్తా లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, నాయకులు సర్దార్ బల్బీర్ సింగ్, గుంజేటి శివకుమార్, తోటఅనిల్, మాసం గణేష్, పురం హరి, గాజుల వేణుగోపాల్, రాజేందర్ నాయక్, నల్లవెల్లి భాస్కర్, అందె మహేష్, నాంపల్లి రమేష్, బొడ్డ శ్రవణ్, చెట్ల తిరుపతి, గున్నాళ్ళ కన్నాంబ, ప్రేమలత, రేణుక, తిరుమల పాల్గొన్నారు.

**రేరెడ్డి బాలు ఆధ్వర్యంలో..**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి నేత రేరెడ్డి బాలు ఆధ్వర్యంలో సుప్యాస్వరాజ్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాససత్యనారాయణ రావు , స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలు పంపిణీ**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మొక్కలను పంపిణీ చేశారు. కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.











# సంజయ్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోనరావుపేట/తంగళ్లపల్లి/సిరిసిల్ల/ఇల్లంతకుంట:** కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా కోనరావుపేట బీజేపీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొట్టె రాంచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో మోత్కు మోహన్,జింక వెంకటి, వెలిశాల రవి,బొల్లారం తిరుపతి, బెంద్రపు శ్రీనివాసరెడ్డి, తీగల రవీందర్ గౌడ్,డాక్టర్ మల్లేశం,ఆకుల నాగరాజు,చింతల పర్శరాములు, బోయిని నర్సయ్య, పిల్లి వెంకటేష్, సురేష్ రావు, పాలకుర్తి శ్రీనివాస్, లచ్చిరెడ్డి మధు, నాగరాజు, రాపోలు శ్రీనివాస్, మల్లేశం, గడిపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లిలో..**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తర్వాత కార్యకర్తలు నాయకులందరూ బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు, బీజేవైఎం జిల్లా సెక్రటరీ చిందం నరేష్, సీనియర్ నాయకులు ఆసాని రామలింగారెడ్డి, ఎస్సి మోర్చ నాయకులు సిరిసిల్ల వంశీ, మరియు జిందాం సంతోష్, తిరుపతి రెడ్డి, కందుకూరి మహేష్, మధు, వంగా రాజు, శ్రీనివాస్, రాజు ప్రభాకర్, సందీప్, గుగ్గిల అనిల్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నోట్ బుక్స్ పంపిణీ**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు హిందు టైగర్ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ సీనియర్ నాయకులు న్యాయవాది అన్నల్ దాస్ వేణు గారి ఆధ్వర్యంలో వెంకంపేట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బూర విష్ణు, మల్లడపేట భాస్కర్, సిరిసిల్ల సాయికృష్ణ, గడ్డం హరీష్, కొళ ఆంజనేయులు, ఎల్లం అభిలాష్, కాసర్ల ప్రసాద్, నెరేళ్ల శ్రీధర్, దయాసాగర్, సాయి పాల్గొన్నారు.

**ఇల్లంతకుంటలో..**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బండి సంజయ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేశారు. మానకొండూర్ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, మండల ఉపాధ్యక్షుడు చిమ్మనగొట్టు శ్రీను, శక్తి కేంద్ర ఇన్చార్జిలు దేశెట్టి శ్రీనివాస్ , అమ్ముల అశోక్, రొండ్ల మధుసూదన్ రెడ్డి, పొన్నం కృష్ణ, ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు మ్యకల మల్లేశం,బత్తిని సాయి గౌడ్, కొండల్ రెడ్డి, ఎగుర్ల బీరయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.